క్లుప్తంగా

తోపుడు బండ్లు అందజేత

తాడేపల్లిరూరల్: ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి ప్రాంతంలో అద్దె బళ్లపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శనివారం తోపుడు బండ్లను అందజేశారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) నియోజకవర్గ వ్యాప్తంగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసి చిరువ్యాపారులకు నేనున్నానంటూ తోపుడు బండ్లను అందజేస్తున్నారు. కార్యక్రమం లో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా నాయకులు కత్తిక మల్లికార్జునరావు(బుల్లబ్బాయి), కత్తిక రాఘవరావు, పార్టీ వడ్డేశ్వరం కన్వీనర్ గొడవర్తి శ్రీనివాసరావు, మాజీ సర్పంచి షేక్ చినరంగా షరీఫ్, ఎస్కే మీర్‌షా, లక్ష్మణరావు, రవి పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్: పెనుమాకకు చెందిన ముగ్గురు చిరువ్యాపారులకు ఎమ్మెల్యే ఆర్కే ఆర్థిక సాయంతో తోపుడు బండ్లను శనివారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ మేకా దామేష్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ ఎస్కే సుభాని, ఎస్సీ సెల్ నాయకులు బొక్కా నాని, పార్టీ నాయకులు భుజంగరావు, బషీర్, అంజిరెడ్డి, సుబ్బారావు, రాజు, చరణ్ పాల్గొన్నారు.

పైపులైన్లకు మరమ్మతులు

తాడేపల్లిరూరల్: ఎంటీఎంసీ పరిధిలోని మంగళగిరి ప్రకాశం బ్యారేజ్ పాత జాతీయ రహదారి వెంబడి ప్రకాష్‌నగర్ వద్ద శనివారం పైపులైన్ పగిలి తాగు నీరు వృథా అవుతోంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న సచివాలయ సిబ్బంది తాగునీటి సరఫరాను నిలిపివేసి మరమ్మతులు చేపట్టారు. మరమ్మతులు నిర్వహించేందుకు సుమారు 5 గంటలు శ్రమించి సరఫరా పునరుద్ధరించారు.

హిందూ శ్మశాన వాటికలో గ్రావెల్ ఫిల్లింగ్

తాడేపల్లిరూరల్: ఉండవల్లి సెంటర్‌లోని శ్మశాన వాటికలో గ్రావెల్ ఫిల్లింగ్ పనులను అధికారులు శనివారం చేపట్టారు. ఏఈ కిషోర్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాల్లో ఉన్నటువంటి శ్మశాన వాటికలకు ప్రహరీ నిర్మించడంతో పాటు జంగిల్ క్లియరెన్స్, గ్రావెల్ ఫిల్లింగ్ చేయాలని శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి సూచన మేరకు పనులు చేపట్టినట్లు వివరించారు.

డొంక రోడ్డు నిర్మాణానికి చర్యలు

తాడేపల్లిరూరల్: ఉండవల్లి హరిజనవాడ అంబేడ్కర్ విగ్రహం నుంచి గుంటూరు చానల్ వరకు డొంకరోడ్డు నిర్మాణానికి నగరపాలక సంస్థ అధికారులు శనివారం చర్యలు చేపట్టారు. ఇటీవల రైతులు హరిజనవాడ అంబేడ్కర్ విగ్రహం నుంచి గుంటూరు చానల్ వరకు డొంకరోడ్డు ఉందని, ప్రస్తుతం ఆక్రమణకు గురైందని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని ఐదు రోజుల క్రితం అందజేశారు. స్పందించిన ఆయన రెవెన్యూ, సచివాలయ సర్వేయర్ల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి వెంటనే డొంకరోడ్డులోని ఆక్రమణలు తొలగించడంతో పాటు గ్రావెల్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదలను సిద్ధం చేస్తున్నట్లు డీఈ కృష్ణారెడ్డి తెలిపారు. మరో వారం రోజుల్లో ఈ రహదారిని రైతులకు అందుబాటులోకి తీసుకు రానున్నట్లు వివరించారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌కు వాటర్ ఫ్రిజ్ బహూకరణ



మంగళగిరి: నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌కు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కాపరౌతు భాస్కరరావు శనివారం సుమారు రూ.15వేల విలువైన కూలింగ్ వాటర్ ఫ్రిజ్‌ను బహూకరించారు. వైద్యాధికారి డాక్టర్ వి.రాజేష్ మాట్లాడుతూ అర్బన్ హెల్త్ సెంటర్‌కు అవసరమైన వస్తువులను దాతలు బహూకరించడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గుండాల శ్రీనివాసరావు, రేమిశెట్టి గోపి, గోపిశెట్టి శరత్ కుమార్ పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట దగ్ధం

కొల్లిపర: కొల్లిపర గ్రామ శివారులోని పొలంలో శుక్రవారం సాయంత్రం ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చి నలుగురు రైతులకు చెందిన.. ఐదు ఎకరాల మొక్కజొన్న పంట స్వల్పంగా కాలిపోయినట్లు శనివారం ఏవో కె.వెంకటరావు శనివారం తెలిపారు. మొత్తం పది ఎకరాల్లో మంటలు వ్యాపించగా ఐదు ఎకరాల్లో మాత్రం కోత తర్వాత పంట అవశేషాలు మాత్రమే ఉన్నాయన్నారు. మిగిలిన పొలంలో మొక్కజొన్న కంకులు మంటలు అంటుకుని నల్లగా మారినట్లు పేర్కొన్నారు.

'ఏఐఎస్ఎఫ్' మోడల్ ఎంసెట్ టెస్ట్

తెనాలిరూరల్: ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ టెస్ట్‌ను శనివారం నిర్వహించారు. విద్యార్థులకు ఎంసెట్ పరీక్షపై అవగాహన కల్పించేందుకు పరీక్ష నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. నిష్ణాతులైన అధ్యాపకులతో ప్రశ్నపత్రం చేయించామని పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్, చెన్నూరి సాయి, తలతోటి శ్రీను, కావేటి పరీక్షను పర్యవేక్షించారు.

జగనన్న నాయకత్వంపై నమ్మకం

వైఎస్సార్ సీపీ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి



1.10 కోట్ల మిస్డ్‌కాల్స్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కత్తెర సురేష్ కుమార్, బత్తుల బ్రహ్మానందరెడ్డి

తాడికొండ: జగనన్న నాయకత్వంపై రాష్ట్రంలో ప్రజలు మద్దతుగా నిలిచారని వైఎస్సార్ సీపీ ఎన్నికల పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మెగా పీపుల్స్ సర్వే పూర్తయిన సందర్భంగా శనివారం గుంటూరు భారత్‌పేటలోని నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వారు మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి 1.45 లక్షల కుటుంబాలను కలవగా 80 శాతం మంది ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. తాడికొండ నియోజకవర్గంలో 73,450 కుటుంబాలను కలసి 48,629 మిస్డ్ కాల్స్ ఇప్పించడం ద్వారా 83 శాతం సర్వేను పూర్తి చేసినట్లు తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయని భారీ మెగా పీపుల్స్ సర్వేను చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా ఆదరణ భారీగా పెరిగిందని చెప్పారు. సర్వే ద్వారా ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకొని ప్రజల అభిప్రాయాల మేరకు నడుచుకొని మరింత మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేయడంతో పాటు ప్రజల అవసరాల మేరకు ఇవ్వని హామీలను కూడా అందించిన జగనన్నపై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్లు బండి ప్రసాద్, షేక్ అబ్బాస్, మరియ బాబు మేడికొండూరు ఎంపీపీ మన్నవ స్వప్న, తాళ్లూరి వంశీ, మాజీ ఎంపీపీ మున్నంగి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

లాంలో జగనన్నే మా భవిష్యత్

లాం(తాడికొండ): ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని చేరువ చేసిన జగనన్నపై ప్రజలకు పూర్తి నమ్మకం, విశ్వాసం ఉందని నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. శనివారం తాడికొండ మండలం లాం గ్రామంలో నిర్వహించిన నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని కుటుంబాలకు జరిగిన లబ్ధిని వివరించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ దాసరి రాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు రాయపూడి రావి, స్థానిక నాయకులు షేక్ మీర్జావలి, షేక్ సాధిక్, నాగార్జునరెడ్డి, కొల్లికొండ వెంకటేశ్వరరావు, షేక్ నూర్జహాన్, రాయపూడి రంగారావు, షేక్ సలీమ్, కొండా శ్రీనివాసరెడ్డి, హుసేన్ బాషా, మాదాసు ఏసురత్నం పాల్గొన్నారు.

ఈ పాస్ ద్వారానే ఎరువుల అమ్మకాలు



మాట్లాడుతున్న జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకుడు శ్రీనివాసరావు

ఫిరంగిపురం: ఈ పాస్ యంత్రాల ద్వారానే డీలర్లు ఎరువుల అమ్మకాలు నిర్వహించాలని జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు జి.శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి డీలరు వారి తీసుకున్న లైసెన్స్ సర్టిఫికెట్ కనిపించేలా ఏర్పాటు చేయాలని చెప్పారు. స్టాక్ రిజిస్టార్‌ను కచ్చితంగా నిర్వహించాలని అనుమతి లేని ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అమ్మకాలు చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏఓ రమణకుమార్ మాట్లాడుతూ అనుమతి పొందిన బయో ఉత్పత్తులు మాత్రమే అమ్మకాలు చేయాలని అనుమతి లేనివి అమ్మినట్లయితే పురుగుమందుల లైసెన్సును రద్దు చేస్తామని చెప్పారు.

శాస్త్రీయ పరిశోధన సంస్కృతి పెరగాలి

హైదరాబాద్ వర్సిటీ వీసీ ఆచార్య బీజే రావు



రీసెర్చ్ డే సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ బీజే రావు తదితరులు

మంగళగిరి: దేశ వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లో శాస్త్రీయ పరిశోధన సంస్కృతి అతి వేగంగా పెరగాలని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ చాన్సలర్ ఆచార్య బీజే రావు పేర్కొన్నారు. మండలంలోని నీరుకొండ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం 16వ రీసెర్చ్ డే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజే రావు మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సునిశిత పరిశీలనాతత్వం పెరగాలని అప్పుడే సమాజ ఉపయుక్తమైన ఆవిష్కరణలు వెలికితీసే అవకాశం ఉంటుందన్నారు. దేశం కోసం ఏదైనా చేయాలనే తపన విద్యార్థుల్లో పెరిగితే ఉత్తమ పరిశోధనలు ఆవిష్కృతం అవుతాయని చెప్పారు. విశ్వవిద్యాలయంలో సంస్థాగత సంస్కృతులు పెంచడం వల్ల విద్యార్థులు- ప్రొఫెసర్ల మధ్య విజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకునే తత్వం అలవాటు అవుతుందని వివరించారు. ప్రొఫెసర్లు కేవలం విద్యార్థులకు విద్యను బోధించడమే కాకుండా విద్యార్థుల వైపు నుంచి ఆలోచన చేయాలన్నారు. సీఎస్ఐఆర్ నేషనల్ ఫిజికల్ లేబొరేటరీ డైరెక్టర్ డాక్టర్ ఆచంట వేణుగోపాల్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల బ్రాండ్లను నిర్మించేది విద్యార్థులేనన్నారు. విద్యార్థులు సృజనాత్మక పరిశోధనలు చేసి దేశానికి ఉపయోగపడాలన్నారు. యూనివర్సిటీ వీసీ డాక్టర్ మనోజ్ కుమార్ అరోరా మాట్లాడుతూ వచ్చే ఏడాది కాలంలో యూనివర్సిటీలో రీసెర్చ్ అండ్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వేదికపై రీసెర్చ్ డే సావనీర్‌ను ఆవిష్కరించి ప్రతిభ కనబర్చిన 30 మంది స్కాలర్లు, విద్యార్థులకు బంగారు పతకాలు, 12 మందికి రజిత పతకాలతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రో వీసీ డాక్టర్ డి.నారాయణరావు, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్, డీన్‌లు డాక్టర్లు భరద్వాజ్, విష్ణుపథ్, రంజిత్ థాపా, రీసెర్చ్ డే కన్వీనర్ డాక్టర్ లక్ష్మి శిరీష, డాక్టర్ మణి కందన్ పాల్గొన్నారు.

బంగారం చోరీ కేసులో ఇద్దరు మహిళలు అరెస్ట్



కొండపల్లి బంగారు షాపులో చెవిదిద్దులు చోరీ చేసిన ఇద్దరు నిందితులు

ఇబ్రహీంపట్నం: కొండపల్లి చందన జ్యూయలరీ షాపులో ఈనెల 26న 9గ్రాముల చెవి దిద్దులు చోరీ చేసిన కేసులో ఇద్దరు మహిళలను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను శనివారం మీడియా ముందు ప్రవేశ పెట్టారు. బంగారం దుకాణం యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్రైమ్ ఎస్ఐ వెంకటేశ్వరరావు బృందం సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ పి.శ్రీను తెలిపారు. ఫెర్రీరోడ్డులో ఉన్న మహిళలను అనుమానంతో విచారించగా వారి వద్ద 9గ్రాముల రెండు చెవి దిద్దులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు వీరులపాడు మండలం గోకరాజుపాలేనికి చెందిన బొజ్జగాని జ్ఞానమ్మ, గుంటూరు జిల్లా పెనమాకకు చెందిన తోకల రాజేశ్వరిగా గుర్తించారు. బంగారం దుకాణదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ సూచించారు.

రంగస్థల నటులకు 'ఎన్టీఆర్' పురస్కారాలు

పాల్గొన్న సినీ రచయిత సాయిమాధవ్ బుర్రా



గోపరాజు రమణ దంపతులకు పురస్కారం అందజేస్తున్న సురేంద్ర, సాయి మాధవ్

తెనాలిటౌన్: ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ఏడాదిపాటు నిర్వహించడం చరిత్రలో నూతన అధ్యాయమని టీవీ, రంగస్థల నటుడు గోపరాజు రమణ పేర్కొన్నారు. కొత్తపేటలోని ఎన్జీవో కల్యాణ మండపంలో శనివారం ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా రంగస్థల పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. సభకు సినీ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్ అధ్యక్షత వహించారు. మాజీ కౌన్సిలర్ షేక్ నాగూర్‌బీ జ్యోతి ప్రజ్వలన చేశారు. రంగస్థల పురస్కారాలను సినీ, టీవీ, రంగస్థల నటులు గోపరాజు రమణ (కొలకలూరు), దాసరి రమాదేవి(హైదరాబాద్)కి టీడీపీ పార్లమెంట్ సెక్రటరీ పాలడుగు సురేంద్ర అందజేశారు. వారిని సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. సినీ రచయిత సాయి మాధవ్, రంగస్థల దర్శకుడు డీఎస్ఎన్ మూర్తి, రంగస్థల నటుడు గంగోత్రి సాయి, సహజ కవి అయినాల మల్లేశ్వరరావు మాట్లాడారు. పురస్కార గ్రహీత రమణ మాట్లాడుతూ జీవితంలో తాను ఈ స్థాయిలో ఉండటానికి తెనాలి ప్రధాన కారణమన్నారు. మరో పురస్కార గ్రహీత రమాదేవి మాట్లాడుతూ ఎన్టీఆర్ పుట్టిన జిల్లాలోనే జన్మించి, ఆయన పేరుతో అవార్డు అందుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. వెంకటలక్ష్మీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో డాక్టర్ వేమూరి శేషగిరిరావు, తాడిబోయిన హరిప్రసాద్, అలపర్తి వెంకటేశ్వరరావు, దేవిశెట్టి కృష్ణారావు, పినపాటి సురేష్ పాల్గొన్నారు.

7న మెగా ఈవెంట్

తెనాలిటౌన్: పట్టణంలోని కొత్తపేటలో ఉన్న రామకృష్ణ కవి కళాక్షేత్రంలో మే 7న సాయంత్రం 5.30 గంటలకు తెనాలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 'హా హా గేమ్స్ అండ్ ఫన్ ఫ్యామిలీ షో' నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. షోకు సంబంధించిన బ్రోచర్‌ను లక్కరాజు సాయి, పాటిబండ్ల శ్రీనివాసరావు, పోలిశెట్టి నాగరాజు, సునీల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్కరాజు సాయి మాట్లాడుతూ ఫ్యామిలీ షోలో జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్ టీమ్, సినీ కొరియోగ్రాఫర్‌తో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేటి నుంచి ఈత శిక్షణ శిబిరం

తాడేపల్లి రూరల్: కృష్ణానది ఎగువ ప్రాంతంలో ఉండవల్లి అమరావతి కరకట్ట వెంబడి ఉన్న ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈత శిక్షణ శిబిరాన్ని ఆదివారం ప్రారంభించనున్నట్లు కార్యదర్శి నరసరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈత పోటీల ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.పి. సిసోడియా, ఆక్వా డెవిల్స్ వ్యవస్థాపకులు, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు చెప్పారు. 5 నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు ఈతలో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

త్వరగా గృహాలు నిర్మించాలి



ఫిరంగిపురం: జగనన్న కాలనీల్లో గృహాల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీఓ డి.అనూరాధ అన్నారు. మండలంలోని నుదురుపాడులో హౌసింగ్‌డే సందర్భంగా శనివారం గృహాల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. అనూరాధ మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో పనులు వేగవంతంగా నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందుతున్నాయని వాటిని గృహనిర్మాణాల లబ్ధిదారులు వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి జి.నాగమల్లేశ్వరి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, ఆర్ఐ కోటేశ్వరరావు, కార్యదర్శి శౌరిజోజి పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం

మున్నంగి(కొల్లిపర): గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో గాయపడిన జూపల్లి కిషోర్ అనే క్షతగాత్రుడికి శనివారం చెందిన మండల సమాఖ్య అధ్యక్షురాలు తమ్మా సుజాత రూ.20వేలు సాయమందించారు. కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, ది కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కాకి దేవ సహాయం పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సరఫరాకు చర్యలు

ఫిరంగిపురం: గ్రామాల్లో తాగునీటి ఇక్కట్లు తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని వేములూరిపాడు గ్రామంలోని చెరువువద్ద జలజీవన్ మిషన్‌లో భాగంగా తాగునీటి ట్యాంకు ఏర్పాటు పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. సురేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో తాగు నీరు, సాగునీరు అందేలా ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. 47 ఎకరాల చెరువు ద్వారా గ్రామస్తులు తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు జలజీవన్ మిషన్‌ద్వారా ట్యాంకుల నిర్మాణం కోసం సుమారు రూ.కోటి 85లక్షలు కేటాయించారని చెప్పారు. తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్న అమీనాబాద్, వేములూరిపాడు గ్రామాల ప్రజల ఇక్కట్లు తొలగుతాయన్నారు. అంతేకాక చెరువు చుట్టు నడిచేందుకు వీలుగా వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు డి.కత్తిరేణమ్మ, సర్పంచి కె.చిన్న, ఎంపీటీసీ సభ్యులు ఏ అనూరాధ, గాంధీబుడే, కె.ఆనంద్, మస్తాన్‌వలి, పి.మరియబాబు, ఎస్.చంద్రశేఖరరెడ్డి,బి. నాగరాజు, పి.వెంకట్రావు, ఐజాక్, మీరా, కమలారెడ్డి, బాజి, జి.ఇజ్రాయిల్, ఇద్రీస్, ఎం.సుధాకరరెడ్డి, పిచ్చిరెడ్డి, తూమాటి మురళి, పి.రాజు, షాదుల్లా, రామచంద్రం, టి.కృష్ణ, ఎంపీడీవో డి.అనూరాధ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రామకృష్ణ , ఏఈ వెంకటేశ్వరరావు, సాయి, కార్యదర్శి ఏకే బాబు, మధు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెద బాలశిక్ష పుస్తకాలు పంపిణీ



తెనాలిరూరల్: పట్టణానికి చెందిన వేజళ్ల వెంకట సుబ్బారావు మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెద బాలశిక్ష, నీతి కథలు, పంచతంత్ర కథల పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. స్థానిక బీసీ కాలనీలోని వేజళ్ల వెంకట సుబ్బారావు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచేందుకు.. పుస్తకాలను అందజేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఆదివారం విద్యార్థులు చదివిన పుస్తకాలపై సమీక్ష నిర్వహించి పురోగతిని పర్యవేక్షిస్తామని చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్ పాల్గొన్నారు. ట్రస్టు నిర్వాహకురాలు వేజళ్ల నవ్య పర్యవేక్షించారు.

మే 5న నిడమర్రు టిడ్కో గృహ ప్రవేశాలు

- సత్వరమే మౌలిక వసతులు పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు



నిడమర్రు టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు

మంగళగిరి: నిడమర్రు వైఎస్సార్ జగనన్న కాలనీ టిడ్కో లబ్ధిదారులు మే 5వ తేదీ గృహ ప్రవేశాలు నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) కోరారు. నగర పరిధిలోని నిడమర్రు టిడ్కో గృహాల వద్ద శనివారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి టిడ్కో, విద్యుత్‌శాఖ, నగరపాలక సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం తుది దశకు చేరుకున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎంటీఎంసీ పరిధి నిడమర్రులో 544 గృహాలను నిర్మించడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన రివ్యూ సమావేశంలో మే 1వ తేదీన టిడ్కో గృహ ప్రవేశాలు చేసేలా అధికారులకు సూచించామని, మే 5వ తేదీన మంచి ముహూర్తం ఉన్న నేపథ్యంలో అదే రోజు గృహ ప్రవేశాలు జరిగేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డీసీపీ మహాలక్ష్మి దొర, డీఈ కృష్ణారెడ్డి, టిడ్కో ఎస్ఈ చిన్ని కోటేశ్వరరావు, ఈఈ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, విద్యుత్‌శాఖ ఈఈ విజయ్‌కుమార్, డీఈఈ అక్కల సత్యనారాయణ ఏఈ చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి పాల్గొన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని రత్నాల చెరువులో రూ.1.46 కోట్ల నిధులతో చేపట్టిన తారు రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు అధికారులు నిరంతరం పనులు పర్యవేక్షించి వేగవంతం చేయాలని సూచించారు.

'జగనన్నే మా భవిష్యత్' విజయవంతం

- సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల మద్దతు
- పార్టీ పరిశీలకుడు రాజనారాయణ



జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మంగళగిరి: రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం విజయవంతం అయిందని పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు నిమ్మకాయల రాజనారాయణ పేర్కొన్నారు. నగర పరిధిలోని ఆటోనగర్‌లో ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్‌లో 85 శాతం ప్రజలు సీఎం వైఎస్ జగన్‌కు మద్దతు తెలిపినట్లు వివరించారు. నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. దేశ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే జగనన్నే తిరిగి సీఎం కావాలని చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సంకె సునీత, పార్టీ నాయకులు ఎండీ ఫిరోజ్, రాంబాబు పాల్గొన్నారు.

నగరంలో జగనన్నే మా భవిష్యత్

మంగళగిరి: జగనన్నే మా భవిష్యత్– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నగరంలో నిర్వహించారు. శనివారం నగర పరిధిలోని ఒకటో వార్డు కొత్తపేటలో జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు నిమ్మకాయల రాజనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ ఫిరోజ్, నాసిర్, మనోహర్, సుజాత పాల్గొన్నారు.

కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి



ఐనవోలులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న వామపక్షాల నాయకులు

ఐనవోలు(తాడికొండ): ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీతో ప్రజలు విసుగు చెందారని వామపక్షాల నాయకులు అన్నారు. శనివారం తుళ్లూరు మండలం ఐనవోలు గ్రామంలో బీజేపీని సాగనంపుదాం- దేశాన్ని కాపాడుకుందాం పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రచార భేరిలో భాగంగా నేలపాడు, శాఖమూరు, పెదపరిమి, నెక్కల్లు, అనంతవరం, వడ్డమాను, దొండపాడు, బోరుపాలెం, అబ్బరాజుపాలెం గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. కార్యక్రమంలో సీపీఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివ శంకరరావు, సీపీఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.భాగ్యరాజు, నాయకులు కుంపటి వీరయ్య, షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు.

కాశీలో గంగాహారతి

తెనాలిటౌన్: కాశీలో జరుగుతున్న గంగానది పుష్కరాలు సందర్భంగా శనివారం పట్టణానికి చెందిన మహిళలు గంగానదికి హారతి ఇచ్చి, పూజలు చేశారు. సాలిగ్రామ మఠం ఆధ్వర్యంలో పూజ్యశ్రీ బాలస్వామిజీ పర్యవేక్షణలో గంగానది వద్ద భక్తులు నదికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు.